Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL
www.cbseportal.com

# MARKING SCHEME FOR SAMPLE QUESTION PAPER (2
## for the Board Exams March / April - 2019

# తెలుగు

## TELUGU (A.P)

Class: X | (Code:007) | Marks: 80 | Time : 3Hrs

## భాగం – ఎ (SECTION-A)

**1)** **ఈ క్రింది గద్యమును చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులను ఎన్నుకొని వ్రాయండి.** **5×2=10**

**జవాబులు**

i) ఆ) కాగడాలు పట్టుకున్నవాళ్ళు

ii) ఇ) సాధారణ మహిళలు

iii) ఆ) ఇరోం షర్మీలా

iv) ఇ) మణిపురి

v) అ) 1970

- **సరియైన జవాబు వ్రాసినచో 2 మార్కులు ఇవ్వవలెను.**

## భాగం – బి (SECTION-B)

**2)** **క్రింద విషయాన్ని వివరిస్తూ లేఖ వ్రాయండి.** **1×5=5**

**లేఖ రచనా నియమాలు**

- (స్థలం, తేదీ, సంబోధన, చిరునామా, సంతకం) – 2 మార్కులు
  1/2 1/2 1/2 1/2
- విషయాను గుణంగా రాస్తే – 2 మార్కులు
- వాక్యనిర్మాణం, అక్షర దోషాలు లేకుండా రాస్తే – 1 మార్కు

**విషయ విపులీకరణ**

రక్తదాన ఆవశ్యకతను వివరిస్తూ ప్రమాదంలో ఉన్నవాళ్ళకు రక్తం అవసరమైనచో వివరాలు తెలుసుకొని రక్తదానం చేసి ప్రాణాలను రక్షించుట అనేది. ఎంత విలువైన విషయమో తెలియజేయుట. రక్తదానం చేయుటవలన మనిషికి ఉన్న అపోహాలను తొలిగించుట వంటి విషయాలు వ్రాయవచ్చు.



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL www.cbseportal.com

3) క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి (200) రెండు వందల పదాల వ్యాసం వ్రాయండి. 1×8=8

- ఉపోద్ఘాతం - 2 మార్కులు
- విషయ విశ్లేషణ - 3 మార్కులు
- **ముగింపు:** సరియైన ముగింపు, జాతీయాలను ఉపయోగించుట మున్నగు అంశములతో వ్రాసినచో - 2 మార్కులు
- చక్కని వాక్యనిర్మాణానికి - 1 మార్కు
- 8 అక్షర దోషములకు 1 మార్కు తగ్గించవలెను సరియైన భావం కల్గిఉన్నచో సగము కన్నా ఎక్కువ మార్కులు తగ్గించరాదు.

i) <u>నిరుద్యోగ సమస్య</u>

**ఉపోద్ఘాతం :** ప్రతి మనిషికి జీవించటానికి ఉపాధి కావాలి. దాని ద్వారానే డబ్బు సంపాదించాలి. ఆ డబ్బు ద్వారానే కుటుంబాన్ని పోషించుకోవాలి. అప్పుడే జీవితం హాయిగా సాగుతుంది. కావున మనిషి జీవించటానికి డబ్బు కావాలి. డబ్బు కావాలి అంటే ఏదో ఒక ఉద్యోగం ఉండాలి. కానీ నేడు మన దేశంలో 'ఉద్యోగాలు దోరకకపోవటం' అనే దుస్థితి ఏర్పడింది. దాన్నే మనం నిరుద్యోగం అంటున్నాము. ఉద్యోగం లేకపోవటయే నిరుద్యోగం. నిరుద్యోగం వలన సమాజానికి, జీవితానికి సమస్యలు ఏర్పడుతున్నాయి. భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలలో నిరుద్యోగ సమస్య ప్రధానంగా ఉన్నది. చేయగల చదువు, అర్హత ఉండి కూడ ఉద్యోగం దొరకకపోవటం వల్ల నిరుద్యోగ సమస్య ఏర్పడుతుంది.

**ప్రాచీన కాలంలో మనదేశ స్థితి :** ప్రాచీన భారత దేశములో నిరుద్యోగ సమస్య ఉన్నట్లు సాక్ష్యాలు లేవు. ఆంగ్లేయుల పరిపాలన వల్ల మనదేశ పరిస్థితి చిన్నాభిన్నమైనది. భిన్న సంస్కృతి, భిన్న వ్యవస్థ మన దేశంలో ఏర్పడింది. వృత్తి ధర్మాలు అడుగంటాయి. "కులవృత్తికి సాటిరాదు గువ్వల చెన్నా" అనే రోజులు పోయాయి. ఆంగ్ల విద్యావిధానం ప్రవేశ పెట్టిబడినది. దానితో చదువు కేవలం ఉద్యోగం కోసమే అన్న భావన ఏర్పడింది. "గుమస్తా చదువు" అనేవారు. విదేశీ వ్యాపారం వల్ల మనదేశ వస్తువులకు గిరాకీ లేకుండా పోయింది. యంత్రయుగం ప్రారంభమై విస్తృతంగా వ్యాపించింది. అప్పుడే ప్రతివాళ్ళు ఉద్యోగాలకు ఎగపడ్డారు. దానితో నిరుద్యోగం అనే భూతం ఆవహించింది.

**నిరుద్యోగ సమస్య – కారణాలు :**

1. కుల వృత్తులను పాటించక పోవటం
2. పల్లెలను వదిలేసి పట్టణాల వైపు ఆకర్షితులు కావటం.



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL
www.cbseportal.com

3. ఉద్యోగాలకు పనికిరాని విద్యావిధానం, డిగ్రీలు,
4. విజ్ఞానం కోసం కాకుండా ఉద్యోగం కోసం డిగ్రీలు సంపాదించడం.
5. అందరూ ప్రభుత్వ ఉద్యోగం కోసం డిగ్రీలు సంపాదించడం.
6. ధనవంతులు, పదిమందిని పోషించగలవారు కూడా ఉద్యోగాలు చేయడం.
7. జనాభా విపరీతంగా పెరిగిపోవటం.
8. విద్యావకాలు మెరుగై విద్యావంతులు పెరిగారు కాని ఆ నిష్పత్తిలో ఉద్యోగ అవకాశాలు పెరగలేదు.
9. కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం లేకపోవటం.
10. రిజర్వేషన్ విధానంతో లోపాలు.

**ముగింపు :** నేడు ప్రభుత్వం స్వయం ఉపాధి పథకం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తోంది. బ్యాంకుల ద్వారా ఋణ సదుపాయం కల్పించి చిన్న చిన్న పరిశ్రమలను స్థాపించుకోవటానికి తగిన ప్రోత్సాహం ఇస్తోంది.

**ii) <u>వన్య ప్రాణి సంరక్షణావశ్యకత</u>**

**ఉపోద్ఘాతం :** వన్యప్రాణులనగా అడవులందు స్వేచ్ఛగా జీవించే మృగాలని అర్థం. భగవంతుడు మనిషిని సృష్టించినట్లే ఎన్నో జీవ, జంతుజాలాన్ని సృష్టించాడు. ఆ సంగతి మరచి, స్వార్థంతో ఇతర ప్రాణులను వేటాడి నశింప చేస్తున్నాడు. వీటికి తగిన రక్షణ కలిగించటం మన కనీస బాధ్యత.

**అడవులు :** వన్య మృగములకు అరణ్యములే నివాసములు. అట్టి అడవులను విచక్షణ లేకుండా కొట్టివేయుట వలన ఆ అడవి మృగాలకు సహజ నివాసము కరవగుచున్నది. ముఖ్యంగా అడవులు నశించుట వలన వర్షములు తగ్గుచున్నవి. వాతావరణంలో వేడి. కాలుష్యం పెరుగుచున్నది. నేలల సారం క్రమంగా క్షీణిస్తోంది. అందువలన సారవంతమైన మైదానములు కూడా ఎడారులుగా మారుతున్నవి. అందువలన మృగములు ప్రశాంతంగా నివశించటానికి వీలులేక నశించి పోతున్నవి.

**నశించిపోవుచున్న వన్యప్రాణులు :** ఒకప్పుడు క్రూరమృగముల వలన మనిషికి ప్రమాదం వుండేది. నేడు మనిషి వలననే జంతువులకు ప్రమాదం ఏర్పడింది. ఒకప్పటి శరభ మృగము, డైనోసార్' అను జంతుజాతి, గండభేరుండము అనే పక్షిజాతి పూర్తిగా నశించిపోయినవి. 'గిర్' అడవులలోను, ఆఫ్రికా అడవులలోనూ వుండే సింహాల సంఖ్య బాగా తగ్గిపోయింది. సన్నని నల్లటిచారలు వుండే రాయల్ చైనీస్ జాతిపులులు కూడా నశించిపోయే ప్రమాదం ఏర్పడింది.

**మన కర్తవ్యం :** వన్య మృగ సంరక్షణకై నేడు "బ్లూక్రాస్" వంటి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయుచున్నవి. కానీ, అది ఎంతమాత్రం చాలదు కొన్ని అడవులను అభయారణ్యాలుగా ప్రకటించి జంతువులను



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL
www.cbseportal.com

అచట స్వేచ్ఛగా బ్రతకనివ్వాలి. ఆ అడవులలో వేట నిషేధించాలి.

**ముగింపు :** భారతదేశం కూడా వనముల, వన్యమృగ సంరక్షణకు కృషి చేస్తోంది. జంతునియాలైన అడవులను అభయారణ్యాలుగా ప్రకటించింది. అడవులు, వన్య ప్రాణుల వలన 'సమతుల్యము' లభించును. ఈ విధంగా ప్రకృతి సహజ సంపదయైన వన్యప్రాణులను పరిరక్షిస్తే మానవాళికి మహోపకారం జరుగుతుంది.

**iii) <u>మాతృభాషలో విద్యాబోధన</u>**

**ఉపోద్ఘాతం :**

1) భాష మనస్సులో ఉన్న భావాన్ని ఎదుటవారికి తెల్పుటకు సహాయపడేది.

2) ఉగ్గుపాలతో తల్లిదండ్రుల నుండి నేర్చే భాష తల్లి భాష, మాతృభాష

3) అట్టి మాతృభాషలో ప్రావీణ్యం కల్గి ఉండే భాషలో విద్యనేర్పడానికి మాతృభాషలో విద్యాబోధన అంటారు.

**విషయ విశ్లేషణ :**

1) శిశువు పుట్టినది మొదలు శబ్దాలను అనుకరిస్తూ తల్లి మాటలనే వింటూ మాటను నేర్చుకుంటాడు.

2) విని అర్థం చేసుకునే అవగాహన కల్గి ఉంటాడు కాబట్టి అలాంటి తల్లిభాషలో అర్థం చేసుకోవడం సులభం సమాధానాలు సొంతమాటల్లో చెప్పడం తేలిక.

3) "పరభాష ద్వారా నేర్చేవిద్య సోపానాలు లేని సౌధంలాంటిది". అని విశ్వకవి రవీంద్రులు అన్నారు.

4) సాంకేతిక పదాలు మాతృభాషలో వ్రాయలేమని ప్రాంతీయ భాషలో మంచి ఉద్యోగం పొందడం కష్టమని కొందరు తల్లిదండ్రులు ఆంగ్లభాషలో విద్యబోధన వైపు మొగ్గుచూపుతున్నారు.

**ముగింపు :**

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపిగరీయసి" అంటారే మరి మాతృభాషకూడా జనని జన్మభూమితో సమానమే కదా! మాతృభాషలో విద్యాబోధన అంటే తల్లిపాలతో శిశుపోషణని మరిచి పోకుండా ఆచరించాలి "అమ్మపాల రుచులు అక్షరాలుగా మారి పసి పదాల మాతృ భాషయయ్యె మాతృభాషలో మమతను మరచిన జాతిలేదు. ప్రగతిలేదు.

పై ముఖ్య అంశలలో కొన్నిటిని ఉపయోగిస్తూ వ్యాసాన్ని విపులంగా వ్రాసినచో పూర్తి మార్కులు ఇవ్వబడును.



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

www.cbseportal.com

**iv) విద్యార్థులు సంఘసేవ**

**ఉపోద్ఘాతం :** విద్యను అర్థించువారు విద్యార్థులు. విద్యార్థుల మొదటి కర్తవ్యం విద్యను నేర్చుకోవడమే. అందరమూ కలిసి ఉండేది సమాజం దానినే సంఘం అని అంటున్నాము విద్యార్థి కూడా ఒక సంఘజీవియే. కాబట్టి సంఘం కోసం ఏవో కొన్ని పనులు చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై తప్పక ఉంటుంది. అదే సంఘసేవ

**విషయ విశ్లేషణ :** పదవులు అవసరం లేకుండా, కీర్తి, ప్రచారం కోరుకోకుండా, ధనసహాయం అవసరం లేకుండా, ఎంతో మంది విద్యార్థులు సంఘసేవ చేస్తున్నారు. విద్యార్థులలో ఉత్సాహాన్ని, శక్తినీ, వృథాగా పోనీయకుండా విరామ సమయాల్లో సెలవుల్లో సంఘసేవ చేస్తున్నారు. సెలవుల్లో సంఘసేవ చేయడానికి అనువుగా ఎన్.ఎస్.ఎస్. పేరుతో సేవా పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

**విద్యార్థులు సంఘ సేవలో చేసే పనులు :**

1) నిరక్షరాస్యులైన వయోజనులకు విరామ సమయాల్లో కాని రాత్రులందుగాని విద్య నేర్పడం.

2) మద్యపానం, ధూమపానం, దొంగతనం, వరకట్నం, బాల్య వివాహాలు వంటి దురాచారాలను మాన్పించే ప్రయత్నం చేయడం.

3) మురికివాడల ప్రజల్లో చైతన్యం కలిగించడం.

4) పరిశుభ్రత పాటించేలా స్వయంగా చేసి చూపించడం.

5) గ్రామాల్లోని పిల్లలను ఒడిలో చేర్పించడం.

6) ప్రమాదాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడం.

7) వృద్ధులకు, అనాథలకు సహాయపడడం.

**ముగింపు :** "మానవసేవయే మాధవసేవ" అని ఆర్యోక్తి, మన సమయంలో కొద్ది సమయాన్ని సమాజసేవకు ఉపయోగించడం వలన తప్పనిసరిగా మన జీవతం ధన్యమవుతుంది. "సొంతలాభం కొంత మానుకు పొరుగువాడికి తోడుపడవోయ్" అనే గురజాడ మాటలలోని గొప్పదనాన్ని గమనించి విద్యార్థులంతా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి.

## భాగం – సి (SECTION-C)

**4) క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువనీయబడిన ప్రశ్నలకు క్రింది జవాబులలో సరియైనదానిని ఎన్నుకొని వ్రాయండి.** **4×1=4**

భ | ర | న | భ | భ | ర | వ

U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U

ఎవ్వని | చే జని | ంచు జగ | మెవ్వని | లోపల | నుండు లీ | నమై



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL
www.cbseportal.com

i) ఇ) భ, ర, న, భ, భ, ర, వ

ii) ఆ) వృత్తం

iii) అ) 6

iv) ఇ) 10

■ విద్యార్థి ఘణ విభజనను పరిగణలోనికి తీసుకోనవసరం లేదు.

**5) క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనది ఎన్నుకొని వ్రాయండి. 2×1=2**

i) ఇ) అర్థాంతరన్యాసాలంకారం

ii) ఆ) లక్ష్మీదేవి ముఖము చంద్రబింబంవలె ప్రకాశించుచున్నది

**6) క్రింది ప్రశ్నలకిచ్చిన జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. 4×1=4**

i) ఆ) కలవరము+పడు

ii) అ) చిట్టెలుక

iii) ఆ) చెల్లాచెదరు

iv) అ) అచ్చతెలుగు పదం

**7) క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2×1=2**

i) ఇ) ద్వంద్వ సమాసం

ii) ఆ) రూపక సమాసం

■ 4, 5, 6, 7 రోమన్లలో సరియైన జవాబు గుర్తించి వ్రాసినచో పూర్తి మార్కులు ఇవ్వవలెను.

**8) క్రింది జాతీయాలలో రెండింటికి అర్థం రాసి, సొంతవాక్య ప్రయోగం చేయండి. 2×2=4**

i) అగమ్యగోచరం = దిక్కు తెలియనిస్థితి

ii) అరచేతిలో వైకుంఠం = చాలా తేలిక అని నమ్మించటం / మోసం చేయడం

iii) కబంధహస్తాలు = విడిపించుకోలేని పట్టు

iv) సుగ్రీవాజ్ఞ = తిరుగులేని ఆజ్ఞ

■ జాతీయ అర్థానికి – 1 మార్కు, సొంతవాక్యానికి – 1 మార్కు

**9) క్రింది వాటిలో రెండు సామెతలకు అర్థాలు వ్రాయండి. 2×1=2**

■ బహుళైఖ్య ప్రశ్నలకు బదులుగా సామెతకు అర్థము వ్రాయుము అని అడగబడినది.

i) హనుమంతుని ముందు కుప్పిగంతులా

= తెలివైన వారి ముందు మన అతితెలివి ప్రదర్శించడం

ii) ఇంటి పేరు కస్తూరి వారు ఇంట్లో గబ్బిలాలకంపు



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL
www.cbseportal.com

= ఇంటి పేరు జాస్తి, ఇంట్లో నాస్తి

iii) తమ్ముడు తన వాడైనా ధర్మం సరిగా చెప్పాలి

= నిష్పక్షపాతంగా వ్యవహరించడం / ధర్మనిర్ణయంలో తారతమ్యం పనికి రాదు.

iv) మూలిగే నక్క పై తాటిపండు పడ్డట్టు

= కష్టాలపై కష్టాలు రావడం

■ సరైన అర్థం వ్రాసినచో - 1 మార్కు ఇవ్వవలెను

**10) క్రింది పదాలకు సరైన పర్యాయ పదాలు ఎన్నుకొని వ్రాయుము. 2×1=2**

i) అ) రీతి, విధము

ii) ఆ) ఖగము, విహంగము

■ సరియైన సమాధానం గుర్తించినచో - 1 మార్కు ఇవ్వవలెను

## భాగం - డి (SECTION-B)

**11) క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి. 1×4=4**

■ సరియైన జవాబు వ్రాసినచో 3 1/2 మార్కులు, ప్రశ్న పరిచయానికి 1/2 మార్కు.

**i)** పల్లెటూళ్ళు ప్రశాంత జీవితానికి సౌఖ్యానికి పుట్టినిళ్ళు అవడానికి సందేహంలేదు. పల్లెవాతావరణం గూర్చి వివరించుట, ఇంటిముందు రంగవల్లులు సూర్యుని ఉదయకాంతులు, చద్దిమూటలు కట్టుకొని పనులకు వెళ్ళే కూలీలు, వ్యవసాయం చేసే రైతులు గూర్చి వ్రాయవచ్చు. గోధూళివేళ అలసటతో ఇంటికి వచ్చిన రైతులు చంద్రుని వెన్నెలలో ఆరుబయట ఒకరికొకరు సాధక బాధలు చెప్పుకోవడం బాధలు చెప్పుకోవడం ఆత్మీయతానురాగాలు పచ్చని వాతావరణము మున్నగు అంశాలను గూర్చి వివరించవచ్చు.

■ పాఠంలోని ఇవికాక ఏవైన సంబంధిత వాక్యాలు వ్రాసినచో కూడా పరిగణలోనికి తీసుకొనవలెను.

ii) చరిత్రలో స్త్రీలకు సముచిత స్థానం చరిత్రకారులు కల్పించలేకపోయారు. స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నా వారిని గుర్తించేవారు లేరు. పోరాటాలు, ఉద్యమాలు చేసి చివరకు ప్రాణత్యాగాలు చేసినా చరిత్ర నిర్మాతలు అక్కడక్కడ పౌడర్ అద్దినట్లు అద్దుతుంటారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక వారసత్వం ఉందని గర్వంగా చెప్పుకోవచ్చు ఈ స్త్రీలందరూ కలసి చరిత్రను నిర్మించారని తలచుకుంటే గుండెలు బరువెక్కుతున్నాయి.

■ ఈ అంశములకు మరికొన్ని విషయాలు పాఠం నుండి గ్రహించి తగిన భావంతో వ్రాస్తే



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL
www.cbseportal.com

$3^{1}/2$ మార్కులు ఇవ్వచ్చును.

**12) క్రింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి.** **1×2=2**

i) ఆచార్య నాగార్జునుడు బౌద్ధమతాచార్యుడు. బుద్ధుని సిద్ధాంతాలను, బోధనలను ప్రచారం చేసేవాడు. ఈయన శాతవాహనుల కుల గురువు. శ్రీపర్వతం వద్ద నివసించాడు. ఉత్తమ ఆచార్యుడని, విద్యాదాత అని భావించవచ్చు. కామక్రోధాది శత్రువులను జయించాడని ఉత్తమ బౌద్ధ సన్యాసి అని భావించవచ్చు.

ii) విద్యానగరం ప్రశాంతతకు మారుపేరు. అక్కడ బాలబాలికలను వసతి గృహాలు ఉన్నాయి. వృద్ధుడు (కథకుడు) ఆ ఆవరణలో ఉన్నంత సేపు అసలే ప్రశాంతతకు మారుపేరైన ఆ ప్రదేశం మరింత ప్రశాంతంగా ఉంటుంది, బాలబాలికలు చదువుకొంటూ, రాసుకొంటూ తమతమ పనులలో లీనమై ఉంటారు. ముఖ్యంగా విద్యానగర మందలి వసతి గృహంలో పిల్లలు భోజన సమయంలో పాటలు పాడుకుంటూ వారు అన్నం వడ్డించుకొనే దృశ్యం కన్నుల పండుగగా ఉంటుంది.

■ ప్రతి పాయింటుకు 1/2 మార్కు, 4 పాయింట్లు వ్రాసినచో 2 మార్కులు

**13) క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి.** **2×3=6**

■ పరిచయం - 1 మార్కు, సందర్భం - 1 మార్కు, భావం - 1 మార్కు

i) **పరిచయం :** కవి ధనగోపాల్ ముఖర్జీ

కాలం : 20వ శతాబ్దం

రచన : చిత్రగ్రీవం

**సందర్భం :** చిత్రగ్రీవానికి జన్మను ఇవ్వడంలో తల్లిపక్షి ఎంతో జాగ్రత్తను తీసుకొనేది. ఆ సమయంలో తండ్రి పక్షిని కూడా దగ్గరకు రానిచ్చేది కాదని వివరిస్తున్న సందర్భం.

**భావం :** తల్లి పక్షి తండ్రి పక్షి కలిసి పొదిగినా సరైన సమయంలో తల్లి పక్షి గ్రుడ్డును పొడిచి పిల్ల పక్షిని ప్రపంచంలోకి తీసుకుని వచ్చే సమయంలో తండ్రి పక్షిని "వెళ్ళవయ్యావెళ్ళు" ఎంతో ముఖ్యమైన పనిలో ఉన్నానని దూరంగా నెట్టేసేదని భావం.

ii) **పరిచయం :** రచయిత : చిన్నయ సూరి

కాలం : 19వ శతాబ్దం

రచన : నీతి చంద్రిక

పాఠం : ధన్యుడు

**సందర్భం :** వీణా కర్ణుడు చూడాకర్ణునితో చిలుక కొయ్య మీద ఆహారాన్ని ఒక ఎలుక



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL
www.cbseportal.com

రోజువచ్చి తిని పోతుందని చెప్పతున్న సందర్భం.

**భావం :** ఎలుక ఏమిటి? చిలుక కొయ్య మీదికి ఎగరడం ఏమిటి? ఇంతచిన్న జంతువు అంత ఎత్తు ఎగరడానికి బలం ఎక్కడి నుండి వచ్చింది? అని చెప్పాడని భావం.

iii) **పరిచయం :** రచయిత : పులికంటి కృష్ణారెడ్డి

పాఠం : గోరంత దీపాలు

రచన : కథావాహిని

**సందర్భం :** అనాథ బాలుడైన కుర్రవాడు పెరిగి పెద్దై గొప్పవాడై, వృద్ధిలోకి వచ్చిన తరువాత విద్యానగరం హాస్టలుకు వచ్చి పెద్దాయన ఆశీర్వాదం తీసుకుంటాడు. అప్పుడు వృద్ధుడు ఆనంద బాష్పాలు విడిచే సందర్భం లోనిదీ వాక్యం.

**భావం :** కథా రచయితను పెద్దాయన చూసి ఎప్పుడొచ్చావు బాబూ అని అడుగగా "ఆ అదృష్టవంతునికి కన్నీటితో అభిషేకం జరుగుతున్నప్పుడు" అని చెప్పాడని భావం.

iv) **పరిచయం :** రచయిత : బోయి భీమన్న

కాలం : 20వ శతాబ్దం

పాఠం : జానపదుని జాబు

**సందర్భం :** జానపదుడు తన స్నేహితుడికి లేఖ రాయడానికి కలిగిన ఆలస్యాన్ని వివరిస్తూ పలికిన సందర్భంలోనిది ఈ వాక్యం.

**భావం :** జానపదుడు లేఖ వ్రాస్తుండా కోటయ్య అనే రైతు వరిచేనులో నీరు పడ్డదనీ తనను రమ్మని జానపదునితో అన్నాడని భావం.

**14) క్రింది పద్యాలలో ఒకపద్యానికి ప్రతి పదార్థము రాయండి. 1×7=7**

- కవి పరిచయం-1/2మార్కు, పాఠం పేరు-1/2మార్కు, అన్వయక్రమం-1/2మార్కు, ఒక్కొక్క లైనుకు 1మార్కు, (4 లైన్లుకు 4 మార్కులు) తాత్పర్యం-1మార్కు, క్రియా పదంతో ముగింపు-1/2 మార్కు.

i) **నీరము తప్తలోహమున నిల్చి యనామకమైన నశించు నా**

**కవి పరిచయం :** కవి : ఏనుగు లక్ష్మణ కవి

కాలం : 18వ శతాబ్దం

} ఏ ఒక్క పరిచయం వాక్యం వ్రాసిన 1/2 మార్కు ఇవ్వవలెను

శతకం : సుభాషిత రత్నావళి

పాఠం : శతక మధురిమ - 1/2 మార్కు



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com
CBSE PORTAL www.cbseportal.com

- ప్రతిపదార్థము ఒక్కొక్క లైనుకు 1మార్కు, (4 లైన్లుకు 4 మార్కులు)

**ప్రతిపదార్థము :**

| | | |
|---|---|---|
| నీరము | = | నీటిబిందువు |
| తప్తలోహమున | = | వేడియైన ఇనుముపై నిలిచి |
| అనామకమై | = | రూపాన్ని కోల్పోయి |
| నశించున్ | = | నశిస్తుంది |
| ఆ నేరము | = | ఆ నీటి బిందువే |
| నళినీ దళ | = | తామరాకు పై |
| సంస్థితము + ఐ | = | నిలచి |
| తనర్చున్ | = | ప్రకాశిస్తుంది |
| ఆ నీరము + ఏ | = | అదే నీటి బిందువు |
| శుక్తిలోన్ + పడి | = | ముత్యపు చిప్పలో పడి |
| సమంచిత ప్రభన్ | = | గొప్ప ప్రకాశాన్ని పొంది |
| మణిత్వము + కాంచిన్ | = | రత్నముగా మారుతుంది |
| అధమున్ | = | అధములను |
| మధ్యమున్ | = | మధ్యములను |
| ఉత్తమున్ | = | ఉత్తములను |
| కొల్చువారికిన్ | = | చేరి ఉండే వారి |
| పౌరుష వృత్తులు + ఇట్లు | = | ఉన్నతిని ఈ విధంగా |
| అగున్ | = | ఉంటుంది |

- క్రియా పదంతో ముగింపు-1/2 మార్కు.
- అన్వయక్రమమునకు పై పద్యపదాలు చూడుము - 1/2 మార్కు
- తాత్పర్యమునకు పై అర్థాలన్ని కలిపి వ్రాయలెను - 1 మార్కు

ii) **అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో**

**కవి పరిచయం :** కవి శ్రీనాథుడు

కాలం : 15వ శతాబ్దం

రచన : కాశీఖండము

పాఠం : భిక్ష - 1/2 మార్కు

} ఏ ఒక్క పరిచయం వాక్యం వ్రాసిన 1/2 మార్కు ఇవ్వవలెను



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL
www.cbseportal.com

- ప్రతిపదార్ధము ఒక్కొక్క లైనుకు 1మార్కు, (4 లైన్లుకు 4 మార్కులు)

**ప్రతిపదార్ధము :**

| | | |
|---|---|---|
| అనవుడున్ | = | వ్యాసుని పలుకులకు |
| కమలా + ఆనన | = | కమలము వంటి ముఖముగల పార్వతి |
| అల్లన నవ్వి | = | చిరునవ్వు చిందించినదై |
| లెస్సగాక | = | తగినవిధంగా |
| ఇట్లు + అనన్ | = | ఇలా అన్నది |
| ఓ మునివరా | = | ఓ ముని శ్రేష్ఠుడా |
| నీవు శిష్యగణమున్ | = | నీవు నీ శిష్యులను |
| కొని | = | తీసుకొని |
| చయ్యన రమ్ము | = | వేగముగా రమ్ము! |
| విశ్వనాథుని కృపన్ | = | కాశీవిశ్వేరుని దయవలన |
| ఎందరు అతిథుల్ | = | ఎంత మంది అతిథులు |
| చనుదెంచినన్ | = | వచ్చినా సరే |
| అపారములైన | = | అనంతమైన |
| అభి + ఈప్సిత + అన్నముల్ | = | వారు కోరిన ఆహార పదార్థములను |
| పేర్మిన్ | = | గౌరవముగా |
| కామధేనువున్ | = | కామధేనువు |
| పనిన్ | = | వలే |
| పెట్టుదున్ | = | వడ్డించగలను |

- క్రియా పదంతో ముగింపు–1/2 మార్కు.
- అన్వయక్రమమునకు పై పద్యపదాలు చూడుము – 1/2 మార్కు
- తాత్పర్యమునకు పై అర్థాలన్ని కలిపి వ్రాయలెను – 1 మార్కు

**15) క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి.** **1×4=4**

- రచయిత, పాఠం పేరు – 1/2 మార్కు,
- విషయాన్ని సమగ్రంగా దోషరహితంగా వాచకమునందలి మాటలతో వ్రాసినచో–3 1/2 మార్కులు

**i)** **కవి :** గడియారం వేంకట శాస్త్రి, **పాఠం :** మాతృభావన

యవన స్త్రీని బందీగా పట్టి తెచ్చినపుడు సోన్‌దేవునిచూచి "నీ ప్రాణానికి నీవే ఆపద తెచ్చుకుంటావా"



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL www.cbseportal.com

అన్నప్పుడు శివాజీ స్త్రీలను బందీలుగా చేస్తే సహించలేడనీ ప్రాణం తీయటానికై మనకి అర్ధమవుతుంది. అంతేగాక రాణివాసాన్ని బందీగా చేసినప్పుడు ఎఱ్ఱబడిన కన్నులతో, అదిరిపడే పై పెదవితో, గొప్ప హూంకారముతో, కదలాడే కనుబొమ్మ ముడితో శివాజీ సోన్‌దేవుని చూసి గర్జించాడని కవి చెప్పడంలో స్త్రీలను అవమానించడం శివాజీకి ఎంత భరించరానిదో అర్ధమవుతుంది. వెంటనే వారిని విడిపించి స్త్రీలు శుభప్రదమైన ఈ హైందవ స్త్రీలపట్ల గల పవిత్ర భావం అర్ధమవుతుంది. అనసూయ, సావిత్రి, సీత, సుమతి వంటివారిని అదృష్ట కల్పలతలు అని ప్రశంసించటంలో శివాజీ యొక్క ఔన్నత్యము కనపడుతుంది.

పులస్త్య బ్రహ్మ సంతానమైన రావణాసురుని పతనం గురించి ప్రస్తుతించటం, యవనదేశ పుణ్యస్త్రీని తన కన్నతల్లిగా భావించటం ఆయన వ్యక్తిత్వాన్ని సూచిస్తున్నాయి.

**ii) కవి :** ఎఱ్ఱన, **పాఠం :** వెన్నెల

అసమానమైన కాంతితో ప్రకాశించే సూర్యుణ్ణి చూసినట్లు తక్కువ కాంతిగల ఇతరులను చూడటానికి ఇష్టపడనట్లు మిణుకుమిణుకు మంటున్న చుక్కలను చూడక గబుక్కన కళ్ళు మూసుకుంది పద్మము. అందమైన చుక్కల పూలతో అలంకిరించబడిన ఆకాశమనే రంగస్థలం మీద కాలమనే సూత్రధారి ప్రయత్నంవల్ల దిక్పాలక సమూహం ముందు నిశాసతి సరసంగా నటిస్తుంది. అధికమైన చీకటి కారణంగా విశ్వమంతా నల్లగా కనిపించింది. అంతలో చంద్రోదయమైంది. దిక్కులనే కొమ్మలతో వెలుగులీనే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తున్నది ఆకాశం.

పాలకడలి గర్భం నుండి ఉద్భవించిన వెన్నెల ఉప్పెనలాగా విజృంభించి దిక్కులన్నీ ముంచెత్తింది. చంద్రబింబము ఆదిశేషుని పానుపులా కనిపిస్తున్నది. అందులోని మచ్చ కన్నులకు విష్ణువులాగా కనిపిస్తూ అలరిస్తున్నది. వాడిపోయిన కేసరాలు చిగురించాయి. పుప్పొడి అధికమైంది. తేనెలు పొంగి తరంగాల్లా విజృభించి తమపైకి వస్తున్న తుమ్మెదల బృందానికి పండుగ చేశాయి. చంద్రకాంతి శిలల వానలతో, చకోరా స్పర్శలతో చంద్రుడు తన వెన్నెల వర్షంతో అంతకంతకు అధికమై పొంగి దిశలన్ని ముంచెత్తుతుంది.

**16) క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి** **2×3=6**

- పరిచయం – 1 మార్కు, సందర్భం – 1 మార్కు, భావం – 1 మార్కు

**i) తంత్రాలతో సమాజ రుగ్మతలు దారికి వస్తాయా?**

**పరిచయం : కవి :** విద్వాన్ విశ్వం **కాలం :** 20వ శతాబ్దం

**రచన :** మాణిక్యవీణ **పాఠం :** మాణిక్యవీణ

**సందర్భం :** సమాజంలోని అసమానతలు, దురాచారాలు, మూఢనమ్మకాలు మొదలైనవి సమాజ



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL www.cbseportal.com

అభివృద్ధికి ఆటంకాలని, వాస్తవమైన కార్యాచరణ, నిబద్ధత, అంకిత భావ సమస్యలు పరిష్కారమౌతాయని తెలియజేయు సందర్భంలోనిది.

**భావం :** మాయమాటలతో సామాజిక సమస్యలు తొలగిపోవు అని భావం.

**ii)** **ఏ హైందవుడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే**

**పరిచయం :** **కవి :** గడియారం వేంకట శేషశాస్త్రి, **కాలం :** 20 శతాబ్దం

**రచన :** శివభారతం, **పాఠం :** మాతృభావన

**సందర్భం :** సోన్‌దేవుడు శివాజీ ఆజ్ఞపై కళ్యాణి దుర్గాన్ని జయించి, ఆప్రాంతాన్ని పాలించే తురక సర్దారును బంధించి, అతనితోపాటు అతని అంత:పుర కాంతను కూడా శివాజీ వద్దకు తీసుకొచ్చాడు. అప్పుడు శివాజీ తన సైన్యాధిపతి సోన్ దేవునితో పలికిన సందర్భంలోనిదీ వాక్యం.

**భావం :** "ఆ ..... ఏమిటి? పుణ్యానికి నిలయమైన ఒక అంత:శపుర కాంతను బంధీగా పట్టి తీసుకొచ్చావా? ఏ భారతీయుడైనా ఈ విధంగా అమర్యాదగా ప్రవర్తిస్తాడా?" అని శివాజీ సోన్ దేవునితో పల్కెనని భావం.

**iii)** **సత్కార్యములన్ జేయగా అనువౌబుద్ధి యొసంగు మీ ప్రజకు**

**పరిచయం :** **కవి :** వద్దాది సుబ్బరాయ కవి **కాలం :** 20వ శతాబ్దం

**రచన :** భక్త చింతామణి శతకం **పాఠం :** శతక మధురిమ

**సందర్భం :** మనిషి తన శరీరాన్ని, ఆత్మను అభిమానించినట్లుగానే దేశాన్ని, భాషను, మతాన్ని ఆచారాలను అభిమానించాలని తెలుపు సందర్భంలోనిది.

**భావం :** దేశ ఔన్నత్యానికి సాధనాలైన మంచి పనులు చేసేటట్టు తగిన బుద్ధి ప్రజలకు ప్రసాదించమని భావం.

**iv)** **కరిసేసరాదులు గలిగి పఱవ**

**పరిచయం :** **కవి :** అయ్యలరాజు రామభద్రుడు

**రచన :** రామాభ్యుదయం **పాఠం :** సముద్ర లంఘనం

**సందర్భం :** హనుమంతుడు సీతాన్వేషణకై సముద్రాన్ని లంఘించడానికి సిద్ధపడుతున్నటు వంటి సందర్భంలోనిది.

**భావం :** హనుమంతుడు చేతితో చరచినప్పుడు కర్రతో కొట్టినట్లుగా ఏనుగులు, సింహాలు మొదలైన జంతువులు కలతపడి పరుగులు పెట్టాయని భావం.

**17)** **క్రింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు వ్రాయండి** **2×4=8**



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com

CBSE PORTAL www.cbseportal.com

■ క్రింది ప్రశ్నలకు ఎనిమిది వాక్యాలు విషయము ఆధారంగా వ్రాయాలి.(8

**i) సీతారామలక్ష్మణులు వనవాసానికి దారి తీసిన పరిస్థితులు ఏవి?**

ప్రజల కోరిక మేరకు దశరథుడు రాముడికి యువరాజు పట్టాభిషేకం నిర్ణయించాడు రాజాజ్ఞతో మంత్రులు పట్టాభిషేకానికి ఏర్పాటుచేస్తున్నారు. రాముని పట్టాభిషేక వార్త కైకదాసి మంధరకు తెలిసింది. ఆవార్తను మంధర కైకకు చెప్పింది. ఆమె సంతోషించింది. మంధర దుర్బోధతో కైక మనస్సు మారింది. కోపగృహంలో చేరిన కైకను దశరధుడు బ్రతిమాలగ ఆమె రెండువరములు కోరింది. ఒకటి భరతుని పట్టాభిషేకం, రాముని వనవాసం దశరదుడు వనవాసానికి పంపవద్దని బ్రతిమలాడిన కైక మనస్సు మారలేదు. తండ్రి మాట జవదాటని రాముడు వనవాసానికి సిద్ధమై తల్లి కౌసల్యను దర్శించగా తల్లి దు:ఖిస్తుంది తనవెంటవస్తానంటుంది రాముడు వారిస్తాడు. లక్ష్మణుడు, సీత తమ వెంటరావడానికి సిద్ధపడగా కైకేయి వారికి నారచీరలు ఇస్తుంది. సుమంత్రుడు రథాన్ని సిద్ధం చేయగా సీతారామ లక్ష్మణులు రథం ఎక్కి పౌరులు వెంటరాగ అడవికి వెళ్ళారు.

**ii) జాంబవంతుడు సీతాన్వేషణకై హనుమంతుని ఎలా ప్రేరేపించాడు**

అంగదుని నాయకత్వంలో హనుమ జాంబవంతుడు మొదలయిన వీరులను దక్షిణ దిక్కుకు పంపాడు. తూర్పు, పడమర, ఉత్తర దిక్కులకు వెళ్ళిన వానరులు వట్టి చేతులతో తిరిగి వచ్చారు. అంగదుని నాయకత్వంలో దక్షిణ దిశకు బయలుదేరి వచ్చిన వానరవీరులు అణువణువూ వెదకుతున్నారు. సుగ్రీవుడు ఇచ్చిన గడువు పూర్తి అయ్యింది. అంగదుడు ఉత్సాహంతో ముందుకు కదులుదాము అన్నాడు. జాంబవంతుడు మొదలైన వానరులు హనుమంతుడికి అతని శక్తి యుక్తులను గురించి తెలిపారు. హనుమ బలాన్ని పుంజు కున్నాడు. దానితో హనుమ వానరులతో “నేను వేయి పర్యాయాలు మేరుపర్వతాన్ని చుట్టి రాగలను. సముద్రాలను దాటగలను” అని చెప్పాడు.

హనుమ ఉత్సాహంతో తాను లంకలో సీత జాడను తెలుసుకు వస్తానన్నాడు. ఆ మాటలకు జాంబవంతుడు ఆనందించాడు. “నీధైర్యోత్సాహాలకు తగు విధంగా మాట్లాడావు. నీవు ఋషులు, గురువుల అనుగ్రహంతో సముద్రాన్ని దాటు. నీ రాకకోసం ఎదురుచూస్తూ ఉంటాం. మన వానరుల ప్రాణాలన్ని నీపై ఆధారపడియున్నాయి” అని జాంబవంతుడు హనుమకు చెప్పాడు. హనుమ తాను ఎగరడానికి ‘మహేంద్రగిరి’ తగినదని నిశ్చయించి అక్కడకు చేరాడు.

**iii) శ్రీరాముడు పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పరిపాలించిన విధము తెలపండి**

రావణ సంహారం జరిగింది. రాముడి ఆదేశం మేరకు విభీషణుడు తన అన్న రావణునికి ఉత్తర క్రియలను నిర్వహించాడు. రాముని ఆజ్ఞప్రకారం, లక్ష్మణుడు విభీషణుడిని లంకారాజుగా పట్టాభిషేకం చేశాడు. హనుమ సీతమ్మకు రావణసంహారం గురించి చెప్పాడు.



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE

Downloaded From : http://cbseportal.com
CBSE PORTAL
www.cbseportal.com

అగ్ని ప్రవేశం చేసిన సీతను రాముడు స్వీకరించాడు. శివుడు రాముని ఇంద్రుడు చనిపోయిన వానరులను బ్రతించాడు. విభీషణుడు రాముడిని మరికొంతకాలం లంకలో ఉండమన్నాడు. కాని భరతుని కోసం రాముడు పుష్పకవిమానంలో అయోధ్యకు బయలుదేరాడు. రాముడు తన ఆగమన వార్త భరతుడికి హనుమ ద్వారా తెలియజేశాడు.

పుష్పకవిమానంలో నందిగ్రామం చేరుకున్న సీతారామలక్ష్మణులకు, భరతాదులు స్వాగతం చెప్పారు. సీతారాములు తల్లులకూ, పెద్దలకూ, గురువులకూ సమస్కరించారు. భరతుణ్ణి రాముడు దగ్గరకు తీసుకొన్నాడు. శ్రీరామ పట్టాభిషేకం మహావైభవంగా జరిగింది. రాముడు లక్ష్మణుడిని యువరాజుగా ఉండమన్నాడు. లక్ష్మణుడు అంగీకరించలేదు. భరతుణ్ణి యువరాజుగా చేశాడు.

రాముడు ప్రజలను కన్నబిడ్డలవలె చూశాడు. ప్రజలు ధర్మబద్ధంగా నడచుకున్నారు. రాముడు 11 వేల సంవత్సరాలు పాలించాడు. ప్రజలకు ఏ బాధలు లేవు అందుకే రామరాజ్యం అన్నమాట ప్రసిద్ధి అయ్యింది.

**iv) రామ, లక్ష్మణ, భరత, శత్రాఘ్నుల జననం వివరించండి.**

అయోధ్యా నగరం కోసల రాజ్యానికి రాజధాని. ఇతని పాలనలో దేశం భోగభాగ్యాలతో విలసిల్లే ప్రజలు సుఖంగా ఉండేవారు. దశరథునకు సంతానం లేదు. సంతానం కోసం ఆయన అశ్వమేథయాగం చేద్దామనుకున్నాడు. దశరథుని మంత్రి సుమంత్రుడు అందుకు ఋష్యశృంగుడు తగిన వాడని తెలియజేస్తాడు. అందుకు అంగీకరించి పుత్రకామేష్ఠిని ప్రారంభిస్తాడు ఋష్యశృంగుడు. రావణాసురుని బాధ తప్పే ఉపాయం చెప్పమని దేవతలు బ్రహ్మను కోరారు. బ్రహ్మ దేవతలతో రావణాసురునికి మానవుల వల్లనే మరణం ఉందని చెప్పాడు. ఇంతలో శ్రీమహావిష్ణువు వచ్చాడు. మానవుడిగా పుట్టి రావణాసురుని సంహరించమని దేవతలు విష్ణుమూర్తిని కోరారు. దశరథ మహారాజు ముగ్గురు భార్యలకూ నాలుగు రూపాలలో పుత్రుడిగా పుట్టమని దేవతలు విష్ణుమూర్తిని కోరారు. విష్ణువు వారికి అభయం ఇచ్చాడు.

దశరథుడి పుత్రకామేష్ఠి యజ్ఞకుండం నుండి, బ్రహ్మపంపించగా ఒక దివ్వ పురుషుడు బంగారు పాత్రతో దివ్యపాయసం తెచ్చి దశరథుడికి ఇచ్చాడు. దశరథుడు ఆ పాయసాన్ని తన భార్యలయిన కౌసల్య, సుమిత్ర, కైకేయిలకు పంచాడు. కౌసల్యకు రాముడు, కైకకు భరతుడు, సుమిత్రకు లక్ష్మణ, శత్రుఘ్నులు పుట్టారు.

* * *



Downloaded From : http://cbseportal.com COURTESY : CBSE